

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 20 నవంబరు , 2025 | పేజీలు : 06

# పేదల పక్షాన సిపిఐ సమరశీల పోరాటాలు



## భారత గడ్డపై సిపిఐ 100 ఏళ్ల ప్రస్థానం...

## డిసెంబర్ 26న, ఖమ్మంలో శతాబ్ది ముగింపు ఉత్సవాలు

## లక్షలాది మందితో జరిగే బహిరంగ సభకు తరలిరావాలి

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపు

## నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరిన సిపిఐ ప్రచార బస్సు జాతా



**ప్రజాపక్షం/నల్లగొండ** : : పెట్టుబడిదారులకు,భూస్వామ్య పెత్తందారులకు వ్యతిరేకంగా పేద ప్రజల పక్షాన నిలబడి సమరశీల పోరాటాలు నడిపింది భారత కమ్యూనిస్ట్ పార్టీ మాత్రమేనని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎం ఎల్ సి నెల్లి కంటి సత్యం అన్నారు.సిపిఐ వందేళ్ల చరిత్రను ప్రజానీకానికి చాటెందుకు,100 ఏళ్ల ముగింపు సభ విజయవంతానికి ఈనెల 15న, గద్వాల్ లో ప్రారంబమైన బస్సు జాత బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకుంది ఈ సందర్బంగా పార్టీ శ్రేణులు జాతాకు పెద్ద ఎత్తున స్వాగతం పలికి,మర్రిగూడ బైపాస్ నుండి గడియారం సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.జాతకు నాయకత్వం వహిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల నర్సింహా,ఎంఎల్ సి నెల్లికంటి సత్యం, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్దె శ్రీనివాస్‌లను శాలువా పూలమాలలతో సన్మానించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మొట్టమొదటగా గర్జించిన పార్టీ సీపీఐ అన్నారు.బీజేపీ ఏ రోజు కూడా దేశం కోసం పోరాడలేదు అని,ఏ ఒక్క నాయకుడు కూడా ఒక్క రోజు జైలుకు వెళ్లలేదు కానీ,దేశభక్తి పేరుతో ఓట్లు అడుగుతారని విమర్శించారు.కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి అవేమీ అమలు చేయలేదని దేశంలో ప్రజల మధ్య మత విదేశాలు భావోద్వేగాలు రెచ్చగొడుతూ వరుసగా అధికారం నిలబెట్టుకుంటుందని అన్నారు.దేశ సంపదను దాని అంబానీ కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతూ సంపన్నులు మరింత సంపన్నులు అవుతుంటే పేదలు మరింత పేదలుగా అవుతున్నారని రైతులు కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చే చట్టాలు బిజెపి తెచ్చిందని వీటి రద్దు కొరకు సిపిఐ నిరంతరం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.దేశంలో నక్సలిజని అంతం చేయాలని దురాలోచనతో మావోయిస్టులను బూటక ఎన్‌కౌంటర్ పేరుతో కాల్చి చంపుతున్నారని ఆవేదన వ్యక్తిత్వం చేశారు.మావోయిస్టులను చంపుకుంటూ పోవడమంటే మానవ హననం తప్ప మరొకటి కాదని పేర్కొన్నా రు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధా నాలు జంగిల్ రాజ్ పరిపాలనకు ఇది. పరాకాష్ట అని పేర్కొన్నారు. మారేడుమిల్లిలో జరిగిన హిడ్మా ఎన్ కౌంటర్ తో పాటు గతంలో మా మావోయిస్టులపై జరిగినవన్నీ ఫేక్ ఎన్‌కౌంటర్ అని ఆరోపించారు. బూటకపు ఎన్కౌంటర్లతో మనుషులను చంపుకునే వ్యవస్థ ప్రపంచంలో ఎక్కడా లేదని, మావోయిస్టులు ఏదైనా నేరాలు చేసివుంటే వారిని అరెస్ట్ చేసి చట్ట బద్ధంగా విచారణ జరిపించాలని ఇలాంటి ఫేక్ ఎన్ కౌంటర్లు చేయ డం విచారణకరమని పేర్కొన్నారు.



## సామాజిక న్యాయం కోసం సమ సమాజ మార్పు కోసం సిపిఐ పోరాటం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** ః యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సిపిఐ వందేళ్ళు పూర్తయిన సందర్భంగా దేశంలో సామాజిక న్యాయం కోసం సమ సమాజ మార్పు కోసం సిపిఐ పార్టీ అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ఎర్రజెండా ఆవిర్భావం నుండి ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొని పేద ప్రజల కోసం, కూడు గూడా నీడ కోసం పోలీసు లాటి దెబ్బలు కేసులకు భయపడకుండా పేదల పక్షాన నిలబడిందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగొని గాలయ్య, ఎండి ఇమ్రాన్, సుదర్శన్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే.శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, ప్రజానాట్యమండలి నాయకుడు బి.జగన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు పల్లె మల్లారెడ్డి, మంచాల జంగయ్య, సురివి నరసింహ, వీరమల్ల యాదయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య, సిపిఐ సీనియర్ నాయకులు తోకల రామిరెడ్డి, దుబ్బాక సంజీవ, పందుల యాదగిరి, ఎర్రోళ్ల లింగయ్య, రమేష్, రాములు, సుధాకర్ శంకర్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఖనిజ సంపద కోసం మారణ హోమం

**ప్రజాపక్షం/చిట్యాలః** అటవీ ప్రాంతాలలో ఖనిజ సంపదను దోచుకోవడానికి నక్సలైట్లపై మారణ హోమాన్ని భారతీయ జనతా పార్టీ సృష్టిస్తుందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తీవ్రంగా ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి (మిగతా6లో)



## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

**ప్రజాపక్షం/ కోదాడ :** మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో మహిళలకు ప్రభుత్వ అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని పట్టణ ప్రముఖ వైద్యులు డా॥ ప్రమీలశ్రీపతిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమాదేవిలు అన్నారు. బుధవారం పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి ఎదురు శ్రీతిరుమల ఆసుపత్రి కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సరిత ఫ్యాషన్ డిజైనింగ్ వ్యాపార సంస్థను వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఓ వెంకన్న, సైదమ్మ, అర్చన, చంద్రిక, జ్యోతి, అరుణ, పర్వీన్, ధుర్గ, ధనలక్ష్మి , స్వాతిలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు కూచిపూడి విద్యార్థిని



**ప్రజాపక్షం/ కోదాడ :** మండల పరిధి కూచిపూడి ఉన్నత పాఠశాలకు చెందిన శిరంశెట్టి కావ్య 18వ తేదిన పతంగిలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి పోటీలో అద్భుత ప్రదర్శనతో రాష్ట్ర స్థాయి ఖో, ఖో పోటీలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపికైన్నట్లు పి.డి. ప్రభాకర్‌రావు తెలిపారు. బుధవారం పాఠశాలలో హెచ్‌ఎం ఏ.శ్రీదేవి విద్యార్థినికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.సుధాకర్‌రావు, బి.మోతిలాల్, ఎన్.ప్రసాద్, ఎస్ ఉపేందర్, ఎస్‌కె. దస్తగిరి, జి.మంగమ్మ, ఎం.పాపారావులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య పరిష్కరించాలి

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూరు మండల కేంద్రంలో గత రెండు సంవత్సరాల క్రితం గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి వివాదంలో ఉన్న భూమిని చూపించి అధికారులు చేతులు దులుపుకున్నారు. దీంతో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందని ద్రాక్షల మిగిలాయి. రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇండ్ల స్థలాలపై ఎలాంటి క్లారిటీ రాకపోవడంతో మోటకొండూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య పరిష్కరించుటకై మోటకొండూర్ తహసిల్దార్ నాగ దివ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నాగదివ్య మాట్లాడుతూ త్వరలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య లేకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చామల మహేందర్ రెడ్డి, ఉస్మాన్, గుర్రాల నాగరాజు, సూదగాని నవీన్, కోల పర్శరాములు, కంది చంద్రకళ వెంకట్‌రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలనకు స్ఫూర్తిదాయకం ఇందిరా గాంధీ



**ప్రజాపక్షం/నందికొండ:** ప్రజా పాలనకు స్ఫూర్తిదాయకం ఇందిరా గాంధీనే అని సాగర్ ఎమ్మెల్యే జేవీ ర్డి అన్నారు. నందికొండ మునిసిపాలిటీలో బుధవారం ఇందిరాగాంధీ 108వ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పేద రిక నిర్మూలన కోసం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఎనలేని కృషి చేశారనిగరీబీ హటావో అనే నినాదంతో ముందుకు వెళ్లారన్నారు. దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకువచ్చిన ధీర వనిత అని దేశం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్, తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, మాజీ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ బీసీ అధ్యక్షులు జంగయ్య ,మాజీ వైస్ చైర్మన్ మందా రఘువీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలాజీ,శంకర్, ఉంగరాల శ్రీను, సురేష్, మద్దాల భాను, యోహాను, ఆదాసు విక్రం, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## మనిషి సత్ప్రవర్తనకు శ్రీకారం అయ్యప్ప దీక్ష



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** నిత్యం సవాళ్లతో కూడుకున్న జీవితంలో ప్రశాంతత మనిషి సత్ప్రవర్తనకు నియమాలతో కూడిన అయ్యప్ప దీక్ష మంచి మార్గానికి శ్రీకారం చుడుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే స్వర్ణ తొడుగు ధ్వజస్తంభం కలిగిన ఏకైక పోచంపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం మాజీ ఎంపీటీసీ కొట్టము కరుణాకర్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో పదినెట్టాంబడి పూజలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయనకు అయ్యప్ప స్వామి దేవస్థానం గురుస్వాములు ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు, పోచంపల్లి మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, గురుస్వాములు జితేందర్ రెడ్డి, కీర్తి సంజీవ బోడిగ బాబు, రవీందర్ రెడ్డి, గుండు శ్రీరాములు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణే సిపిఐ ధ్యేయం



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 21వ తేదీన యాదగిరిగుట్టకు విచ్చేస్తున్న ప్రచార జాతకు స్వాగతం తెలుపాలని బుధవారం పట్టణంలో ప్రచార జాత కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, పెరబోయిన మహేందర్‌లు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో పనిచేస్తుందని కార్మిక, కర్షక విద్యార్థి, నిరుద్యోగ సమస్యల పైన రాజీలేని పోరాటాలు చేస్తుందని అన్నారు. ఈ నెల 15వ తేదీన బాసర నుండి బయలుదేరినటువంటి ప్రచార జాత సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రీ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డిజి నరేంద్ర ప్రసాద్ గారాల నాయకత్వంలో యాత్ర కొనసాగుతుంది. ఈనెల 21న యాదగిరిగుట్టకు వస్తున్న సందర్భంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వాగతం పలకాలని ఖమ్మంలో జరిగేటువంటి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి పేరబోయిన బంగారి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గోపగాని రాజు, రాయగిరి బాలకిషన్ మహిళా సమాఖ్య మండల కార్యదర్శి ఆరే పుష్ప, గీతా పనివారల సంఘం మండల అధ్యక్షులు గుండు వెంకటేష్, పబ్బాల స్వామి, అనంతు నరసింహ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలసిన కంచనపెల్లి గ్రామస్తులు



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** హైదరాబాదులో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను ఆయన నివాసంలో అడ్డగూడూరు సింగిల్ విండో వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి కంచనపెల్లి గ్రామానికి యాదగిరిగుట్ట డిపో నుండి భువనగిరి వలిగొండ వయా కంచనపల్లి గట్టుసింగారం మరియు తొర్రూర్ డిపో నుండి జగద్గిరిగుట్ట వెళ్లే రెండు బస్సు సర్వీసులు కంచనపల్లి గ్రామానికి బస్సు సర్వీస్ మళ్లీ పునరుద్ధరించాలని అలాగే రాపాక స్టేజ్ నుంచి కంచనపల్లి గ్రామం వరకు సిసి రోడ్డు మంజూరు చేసి పనులు త్వరగా ప్రారంభించి గ్రామస్తులకు, విద్యార్థులకు రైతులకు రవాణా సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే మందుల సామేల్‌కి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మందుల సామేల్‌కి కంచనపల్లి గ్రామస్తుల పక్షాన ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.



## సిపిఐ వందేళ్ల ఉత్సవాలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/చివ్వెంల :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలను, బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము పిలుపునిచ్చారు. బుధవారం ఖాసీంపేట గ్రామంలో బస్సు యాత్ర కరపత్రాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు డిసెంబర్ 26 నాటికి పూర్తి అవుతున్న సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో లక్షలాది ప్రజానీకంతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభ విజయవంతానికై బాసర నుండి బయలుదేరిన బస్సు యాత్ర ఈనెల 24న చివ్వెంల మండల కేంద్రానికి చేరుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పొదిల లింగయ్య, రేగటి లింగయ్య, హైతరాజు లింగయ్య, మహిళా సమైక్య ప్రాంతీయ కార్యదర్శి పొదిల వెంకటమ్మ, ఖమ్మంపాటి లక్ష్మ మ్మ, దేవరగట్టు వెంకన్న, అచ్చాలు పాల్గొన్నారు.

## ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 20మంది ఎంపిక




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని మినా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం 10000 కోడర్స్ సంస్థ ఆన్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల ఛైర్మన్ ఎండి.మహమ్మద్‌అలీ తెలిపారు. వివిధ శాఖల నుంచి విద్యార్థులు పాల్గొన్న ఈ డ్రైవ్‌లో మొత్తం 20 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. పైథాన్ ఫుల్ స్టాక్, జావా ఫుల్ స్టాక్, ఏఐ రీసెర్చ్, డేటా సైన్స్, మిషన్ లెర్నింగ్ విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు 10000 కోడర్స్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ షెహ్లాబుతోల్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మురళీ, టీపీవో ఫయాజ్, వివిద విభాగాల హెడ్స్ మహేష్, పూజ, రవినాయక్, రమేష్, ప్రతాప్, యాస్మిన్, భాస్కర్ పాల్గొన్నారు.

## దాతల సహకారంతో అన్నదానం

**ప్రజాపక్షం/మునగాల:** దాతల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని దేవాలయ కమిటి అధ్యక్షులు తడకమళ్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని నాగార్జున సాగర్ ఎడమకాలువ పై నిర్మించిన శ్రీ హర హర సుత అయ్యప్ప స్వామి దేవాలయంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి దాతలు అలుగుబెల్లి చంద్రశేఖర్‌రెడ్డి జ్ఞాపకార్ధం సతీమణి సువర్ణ, కుమారులు 10వేల రూపాయలు, కలకోవ గ్రామానికి చెందిన కందిబండ శ్రీనివాసరావురమాదేవి దంపతులు క్వింట బియ్యం, మునగాలకు చెందిన గాయం శ్రీనివాసరెడ్డి జ్ఞాపకార్ధం సతీమణి శిల్ప, కుమార్తెలు డాక్టర్ శ్రీలేఖరెడ్డి, శ్రీవల్లిరెడ్డి లు 5000 రూపాయలు, యలగందుల వెంకటేశ్వర్లు కవిత దంపతులు 2500 రూపాయలు, 50కేజీల బియ్యం,వంగవీటి పుల్లారావుజయమ్మ దంపతులు1000 రూపాయలు, వల్లోజు ఉపేందర్‌సంధ్య దంపతులు 10 కేజీల కందిపప్పు అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా దాతలను దేవాలయ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు, మాలలు ధరించిన స్వాములు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ బిసిలను మోసం చేసింది

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేసిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గాదగోని మహేష్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆయన పట్టణంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు కృషి చేయాలని లేనట్లయితే కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిన పార్టీగా మిగిలి పోతుందని అన్నారు. కార్యక్రమంలో నిరంజన్, సురేష్ యాదవ్, కృష్ణ తదితరులు ఉన్నారు

## ఇకెవైసిని పూర్తి చేసుకోవాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రతి రైతు తప్పనిసరిగా ఈ కేవైసీని పూర్తి చేసి భూమి వివరాలను పీఎం కిసాన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని ఇన్‌చార్జి ఏడీఏ సైదా నాయక్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం కిసాన్ పథకం కింద 21వ విడత నిధులను విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. పీఎం కిసాన్ పథకం కింద అర్హత కలిగిన ప్రతి రైతు వార్షికంగా అందించే రూ.6వేలలో భాగంగా ఈ విడతలో రూ.2వేలు అందుకుంటారన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు రమేష్‌నాయక్, కృష్ణనాయక్, ప్రియాంక, షఫి, రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**ప్రజాపక్షం/నూతనకల్ :** అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరుతూ మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామస్తులు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని ఆరోపించారు. అధికారులు నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. అనంతరం ఎంపిడిఓ సునితకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుంట చంద్రారెడ్డి, తొఋకునూరి సైదులు గౌడ్, కుంట పవన్ రెడ్డి, పాల్వాయి నర్సయ్య, రాజశేఖర్, ప్రసాద్, పరుశురాములు, వెంకన్న, లింగయ్య, కార్తీక్ పాల్గొన్నారు.



# దివ్యాంగురాలుకి ఎమ్మెల్యే మానవత్వం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** తండ్రి వదిలేసిన అభాగ్యురాలైన దివ్యాంగురాలు బాలిక తల్లి అభ్యర్థన మేరకు తక్షణమే స్పందించి పెన్షన్ మంజూరు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. పోచంపల్లి మండలంలోని దేశ్ముఖి పిలాయిపల్లి, పెద్దగూడెం, జూలూరు రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో బుధవారం పాల్గొన్న ఆయనకు తన కూతురు దివ్యాంగురాలు కావడంతో ఐదు సంవత్సరాలుగా పెన్షన్ కోసం తిరుగుతూ గోడును వెల్లబోసుకుంది ఒక మహిళ. గ్రామానికి చెందిన రహమత్ అనే మహిళ కూతురు పేరు హస్న (11) పుట్టుకతో బాలికకు పాక్షికంగా మానసిక స్థితి బాగోలేక కాలు చెయ్యి పడిపోవడంతో దివ్యాంగురాలుగా మారింది. 90 శాతం వికలాంగత కలిగిన ధ్రువీకరణ పత్రం కూడా ఉన్నట్లు బాధితురాలు తల్లి తెలిపింది. అమ్మాయి పుట్టిన కొన్ని రోజులకి తన భర్త వేరే అమ్మాయితో పెళ్లి చేసుకుని కూతుర్ని తనను వదిలేసినట్లు తెలిపింది. ప్రభుత్వ పాఠశాలలో తన కూతుర్ని చదివిపిస్తున్నట్లు చెప్పింది. కుటుంబానికి నిలువ నీడ లేకుండా పోయిందని కన్నీటి పర్యంతమైంది. ఐదు సంవత్సరాలుగా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా దీనస్థితిలో ఉన్న తన కూతురుకు పెన్షన్ ఇప్పటివరకు రాలేదని ఎమ్మెల్యే ముందు ఆవేదన వ్యక్తం చేయడంతో వెంటనే స్పందించిన ఆయన ఆ గ్రామ సెక్రెటరీని పిలిచి వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## కోటి రుపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి



**ప్రజాపక్షం/కోదాడ రూరల్:** కోదాడ పట్టణానికి చెందిన కర్ల రాజేష్ మృతి ముమ్మాటికి పోలీసు హత్యే నాని ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహారాజ్, దళిత సంఘాల నాయకులు, పలు పార్టీల నేతలు అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ అవినీతి వ్యవహారంలో పోలీసులు విచారణ అనంతరం రిమాండ్‌కు పంపిన రాజేష్ పోలీసుల చిత్ర హింసల తోనే మృతి చెందాడని న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించేది లేదని బుధవారం పట్టణ గాంధీనగర్ ప్రదానరహదారిపై మృతదేహంతో బైఠాయించారు. బాధ్యులైన పోలీసు అధికారులపై కేసులు నమోదు చేయాలని, ఎమ్మెల్యే, కలెక్టర్ తమ ధర్నవద్దకు వచ్చి మృతుని కుటుంబానికి కోటి రుపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ప్లస్ కార్డులతో నిరసన తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తమ పిల్లలుగా చెప్పుకునే ఎమ్మెల్యే పద్మావతి ఒక దళిత బిడ్డ పోలీసు లాఠీలకు బలైనారని స్పందించి మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. న్యాయం జరిగే వరకు తమ ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఏలాంటి అవాఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కోతులతో బెంబేలెత్తుతున్న ప్రజలు



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** చిన్న చితక, ముసలి ముతక, అని తేడా లేకుండా ప్రతి మనిషి కోతులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తిండి గింజలు, కూరగాయలు ఎత్తుకెళ్లడం, అడ్డొస్తే మీదికి దుంకడం, గాయపర్చరడం, ఇలా అనేక సమస్యలతో తుర్కపల్లి మండల ప్రజలు కేంద్రంలో కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందుకు గురవుతున్నారు. ఇంటి తలుపులు తెరుచుంటే చాలు లోనికి ప్రవేశించి, నిత్యవసర సరుకులు, పప్పులు, కూరగాయలు, తీసుకు వెళ్లడమే కాకుండా పిల్లలు, వృద్ధులపై దాడులకు పాల్పడుతున్నాయి. కోతుల సంఖ్య పెరగడంతో గ్రామ ప్రజలు ఇంటి తలుపులు మూసుకొని ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయమై మండల అధికారులకు ఎన్నిసార్లూ వినతి పత్రాలు అందించి తమ గోడు వెళ్లబోసుకున్నాకాని ఇంతవరకు ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు నివాసం ఉంటున్న ఇండ్ల మధ్య ఇంటి పైన గుంపులు గుంపులుగా కోతులు సంచరిస్తూ భయాందోళనలకు గురిచేస్తున్నాయని, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి కోతుల బెడద లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు. మండలంలోని చాలా గ్రామాల్లో కోతుల తీవ్రత ఎక్కువ అవుతుందని, వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## నిరసన ప్రదర్శనను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కార్పోరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాల మార్పుకై సిఐటియు, ఏఐకేఎస్, ఏఐడబ్ల్యుయు సంయుక్తంగా ఈనెల 26న జిల్లా కేంద్రాల్లో నిర్వహించే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని సిఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. సామాన్య ప్రజల జీవనాధారాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాడులు చేస్తున్నాయని, వాటిని తిప్పి కొట్టేందుకు కార్మికులు, కర్షకులు ఐక్య పోరాటాలు చేయాలన్నారు. కార్యక్రమంలో రవినాయక్, గౌతంరెడ్డి, బావండ్ల పాండు, పాదూరి శశిధర్‌రెడ్డి, తిరుపతి రామ్మూర్తి, పాల్వాయి రాంరెడ్డి, కోట శ్రీనివాస్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి, పిల్లుట్ల సైదులు, పూలమ్మ, సుకన్య, కరీమున్నీసా, లక్ష్మీనారాయణ, పాషా తదితరులు పాల్గొన్నారు.





## వామపక్ష నాయకుడిని కోల్పోవడం బాధాకరం

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ పట్టణంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చింతల భూపాల్ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కన్నుమూశారు. ఆయన మృతదేహంపై సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుదర్శన్, పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, టంగుటూరి రాములు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా కేంద్రానికి సిపిఐ ప్రచార బస్సుయాత్ర

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భారత గడ్డపై సిపిఐకి 100 ఏళ్లు భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలు 2025 డిసెంబర్ 26న భారీ బహిరంగ సభ ఖమ్మం నగరంలో జరుగుతుంది. ఈ నేపథ్యంలో బాసర నుండి ఖమ్మం వరకు ప్రచార జాత మన భువనగిరి జిల్లా కేంద్రానికి గురువారం సాయంత్రం 6 గంటలకు ప్రచార బస్సు యాత్ర భువనగిరికి చేరుకుంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ చౌరస్తా నుండి బైక్ ర్యాలీ ప్రదర్శన అనంతరం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం దగ్గర బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ బస్సు యాత్రకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు గోదా శ్రీరాములు, రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటారు.

## సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/మోత్కూర్ :** భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు వేడుకలు ఖమ్మం జిల్లాలో డిసెంబర్ 26న జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని అలాగే ఈనెల 21వ తేదీన మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోకి బస్సుయాత్ర రావడం జరుగుతుందని జాతాను కమ్యూనిస్టు పార్టి కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు సానుభూతిపరులు అందరూ పాల్గొని బస్సు జాతాను విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అన్నేపు వెంకట్ పిలుపునిచ్చారు. అనంతరం బస్సు జాత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గీత పని వారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి పులకరం మల్లేష్, పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, చేనేత సంఘం జిల్లా నాయకులు కన్నయ్య పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**ప్రజాపక్షం/గుండాల;** ప్రతి రైతు వారి పశువులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించి పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా కాపాడుకోవచ్చునని మండల పశువైద్యాధికారి డా. యాకూబ్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని పెద్దపడిశాల గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించి సుమారు 348 పశువులకు టీకాలు వేయడం జరిగింది. ఈకార్యక్రమంలో విపి రాజు, గోపాల మిత్రలు గోవింద్, కృష్ణయ్య, నరేష్, శ్రీను, రైతులు పాల్గొన్నారు.



## పిఎం కిసాన్ సమ్మాన్ నిధి ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమం

**ప్రజాపక్షం/గరిడేపల్లి :** 21వ విడుత ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం నగదు బదిలీ కార్యక్రమంలో భాగంగా కెవికెలో ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమం జరిగినట్లు సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇంచార్జి డి నరేష్ తెలిపారు. దేశంలోని 9 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు జమ చేశారన్నారు. వ్యవసాయంలో తీసుకువచ్చే కొత్త శాస్త్రీయ పద్ధతులను రైతులు ఉపయోగిస్తే ఎంతో లాభదాయకమని తెలిపారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు సిహెచ్ నరేష్, ఎ కిరణ్, డి ఆదర్శ్, పి అక్షిత్, ఎన్ సుగంధి, కంప్యూటర్ ప్రోగ్రామర్ ఎ నరేష్, ఇఫ్కో కంపెనీ ఏరియా మేనేజర్ వెంకటేశ్వర్లు, క్రిబ్కో మేనేజర్, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణ బాధ్యత




**ప్రజాపక్షం/చండూరు:** బాలల పరిరక్షణ బాధ్యత అందరిపై ఉంటుందని చండూరు ఎంపిడిఓ యాదగిరి అన్నారు. బుధవారం చండూరులో ఎంపిడిఓ కార్యాలయంలో బాలల పరిరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ యాదగిరి మాట్లాడుతూ బాల్య వివాహాల వలన కలిగే నష్టాలు , పిల్లల అక్రమ దత్తత, డ్రగ్స్ నిర్మూలన , లైంగిక దాడులు మొదలగు వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ హరి ఉదయ్ , ఐసిడిఎస్ సూపర్వైజర్ యాదమ్మ , వెంకటమ్మ, ఎంపిఓ సందీప్, ఆశ్రిత ఎన్జీవో లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ అందజేత

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోగొట్టుకున్న సెల్ ఫోనును సాంకేతిక టెక్నాలజీతో ట్రేస్ అవుట్ చేసి పోచంపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సై భాస్కర్ రెడ్డి బాధితుడికి అందజేశారు. వివరాల్లోకి వెళితే ఈనెల 16వ తేదీన పోచంపల్లి మండలం కనుముకుల గ్రామానికి చెందిన కలకొండ వెంకటేశం అను వ్యక్తి తన గ్రామం నుండి సొంత పని మీద పోచంపల్లికి బైక్ పై వెళ్తుండగా, తన మొబైల్ ఫోన్ పోవడంతో, ఆదే రోజు పోచంపల్లి పోలీసు స్టేషన్ నందు ఫిర్యాది చేయగా ఆ మేరకు మొబైల్ ఫోన్ ఐఎంఈఐ నెంబర్ సహాయంతో పోచంపల్లి సిఈఐఆర్ పోర్టల్ నందు నమోదు చేసి, ఆ పోర్టల్ ద్వారా ఫిర్యాది దారు మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేయగా, బుధవారం ఎస్సై ఫిర్యాది దారుడికి మొబైల్ ఫోన్‌ను అందజేసినట్లు తెలిపారు.



## స్వయంభుగా వెలిసిన రామలింగేశ్వరునికి విరాళాలు



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** మండలం పరిధిలో ని చిన్న నారాయణపురంగ్రామ శివారులో కొండపై స్వయంభుగా వెలిసి భక్తుల కోరిన కోరికలు తీరుస్తూ కొలువుదీరిన శ్రీ ముద్ద శంభు లింగేశ్వర స్వామివారికి నిత్యం అఖండ దీపారాధన కొరకై భక్తులు విరాళాలు సమర్పించుకున్నారు. కార్తిక మాసంలో పరమేశ్వరుని దీపారాధన కోసం మోదుగు సైదిరెడ్డి నీలావతి 18 లీటర్లు.,నల్గొండ కు చెందిన పర్నే శ్రీనివాస్ రెడ్డి శ్రీవాణి లు 5. లీటర్లు.,నార్కెట్పల్లి కి చెందిన వంగూరి స్వామినాథ్ సంతోషి లు 5. లీటర్లు.,చిన్న నారాయణపురం కు చెందిన వేముల వెంకన్న గౌడ్ అరుణ లు 5. లీటర్లు, నార్కెట్పల్లి కి చెందిన సిలువేరు లక్ష్మీ స్వరాజ్యం లు రూ. 1000.విరాళంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సైదాచారి మాట్లాడుతూ కోరిన కోరికలు కొంగుబంగారంగా విరాజిల్లుతున్న స్వయంభు శ్రీ ముద్ద రామలింగేశ్వర స్వామికి విరాళాలు సమర్పిస్తున్న భక్తులకు, దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధి కొరకు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

## బిసి జెఎసి జిల్లా కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జిల్లా బీసీ జేఏసీ కమిటీ ఎన్నిక సమావేశం జిల్లా బీసీ జేఏసీ కార్యాలయంలో బుధవారం బీసీ జేఏసీ చైర్మన్ మునాసు ప్రసన్నకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ కుల సంఘాల అధ్యక్షులు, బీసీ సంఘాల అధ్యక్షులు పాల్గొని జిల్లా బీసీ యూత్ జేఏసీ చైర్మన్ గా కట్టెకోలు దీపేందర్ ని, బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్గా అయితగోని జనార్ధన్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం బీసీ జేఏసీ కమిటీని జేఏసీ చైర్మన్ మునాసు ప్రసన్నకుమార్ నియమించారు. గౌరవ సలహాదారులుగా చీర పంకజ్ యాదవ్, గౌరవాధ్యక్షులుగా సుంకరి మల్లేష్ గౌడ్, గుంటోజు వెంకటాచారి, చిలకరాజు చెన్నయ్య, పర్వతాలు,జిల్లా వర్కింగ్ చైర్మన్ మిర్యాల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా గజ్జి అజయ్ కుమార్ యాదవ్, కో ఆర్డినేటర్ గా చెన్నూరి భరద్వాజ యాదవ్, సంయుక్త కార్యదర్శులుగా గడగోజు విజయ్, ఆనంతుల నాగరాజ్ గౌడ్, కన్వీనర్లుగా పాల్వాయి రవి, కర్నాటి యాదగిరి, తలారి యాదగిరి లను నియమించారు. ఈ సమావేశంలో జిల్లా లోని వివిధ కులసంఘాల అధ్యక్షులు, వివిధ బీసీ సంఘాల అధ్యక్షులు, పాల్గొన్నారు.

## ధర్నాను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** నేడు చేనేత రాష్ట్ర కమీషనర్ కార్యాలయం ముందు చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వనం ఉపేందర్ అన్నారు. బుధవారం ధర్నా కరపత్రాలు ఆయన పంపిణి చేసి మాట్లాడారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ వెంటనే అమలు చేయాలని, ఎలాంటి షరతులు లేకుండా చేనేత కార్మికులకు నేతన భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాలకు నెలకు రూ.9వేలు చొప్పున వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో చేనేత పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు ఈడెం శ్రీనివాసులు, వెల్లంకి గ్రామ అధ్యక్షుడు అంకెం పాండు, చేనేత మండల నాయకులు పున్నా దత్తాత్రి, ఈపూరి అశోక్, సుంకి శ్రీనివాస్, రాజు, రమా, అరుణ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగ 6వ రోజు జిల్లా కేంద్ర గ్రంధాలయంలో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళా దినోత్సవ కార్యక్రమం, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి దేవి, ఇందిరా గాంధీ చిత్రపటాలకు పూల మాల అలంకరణలతో ప్రారంభమైంది. ఈ సమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి.అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తి అధ్యక్షతన వహించినారు. జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, డిపిఆర్ఓ అరుంధతి, జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి యం.సుధీర్, మహిళా కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు స్వాతి, మహిళా కాంగ్రెస్ టౌన్ ఉపాధ్యక్షులు కవిత పాల్గొన్నారు.



## పూర్ణచందర్ రాజును సన్మానించిన అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** ఆల్ సీనియర్ సిటిజన్ ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షులుగా విశేషమైన సేవలు అందించినందుకు గాను జిల్లా స్థాయిలో ప్రతి కంఠం పూర్ణ చందర్ రాజుకి సబ్ కలెక్టర్ గారిచే సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వై.పద్మారెడ్డి, జె.యాదగిరి, పి.నర్సయ్య, మాధ నర్సయ్య, ఎస్.పురుషోత్తం, కె.మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.







## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు కాంగ్రెస్ నాయకుల సన్మానం

**ప్రజాపక్షం/చండూరు:** భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల ప్రచార బస్సు జాత బుధవారం చండూరుకు వచ్చిన సందర్భంగా బస్సు జాతకు నేతృత్వం వహిస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం ను చండూరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ , కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కోఆర్డినేటర్ గంట సత్యం , నల్లగంటి మల్లేశం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాలనర్సింహ్మా, ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు కురుమిద్దె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/డిండి;** గుండ్లపల్లి(డిండి) మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్(1) పోస్టు నియామకానికి అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి ఇస్లావత్ గోప్యానాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20 నుండి 22వ తేది వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే మహిళా అభ్యర్థుల వయస్సు 18 నుండి 45 సంవత్సరాల లోపు ఉండి, 7వ తరగతి ఉత్తీర్ణత, ఆధార్, రెసిడెన్షియల్ సర్టిఫికేట్‌తో పాటు వంటలో అనుభవం కలిగిన పత్రాలను గుండ్లపల్లి మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో కేర్ అండ్ వార్డెన్ అశ్వినికి అందజేయాలని పేర్కొన్నారు.

## ఐదుసార్లైనా అందుకోని కొబ్బరికాయల టెండర్

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** మండలం పరిధిలోని చెరువుగట్టు క్షేత్రానికి వెళ్లే మార్గంలో గల ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో కొబ్బరికాయల వేలంపాట ఐదోసారి కూడా వాయిదా పడింది. బుధవారం ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐదోసారి నిర్వహించిన కొబ్బరికాయల వేలం పాటను రూ.43,40,000 లకు చిక్కుల శివ టెండర్ పాటను పలుకగా, అత్యధికంగా రూ.43,50,000లకు పోటీ పడ్డదారుడు పనస సతీష్ బహిరంవేలం పాట పాడడం జరిగింది. దీనితో ప్రభుత్వ నిర్ణయ ధర రూ.53.26వేలకు వేలం చేరుకొనందున తదుపరి ఆదేశాల నిమిత్తం పై అధికారులకు ప్రతిపాదన పంపినట్లు గ్రామ కార్యదర్శి చిరుమర్తి వెంకన్న తెలిపారు. ఈ బహిరంగ వేలం పాటకు తహసీల్దార్ వెంకటేశ్వర్ రావు,ఎంపీవో సుధాకర్, చెరువుగట్టు దేవస్థాన మాజీ ఛైర్మెన్ నల్ల వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి,గ్రామ పోటీ దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ మెన్స్ డే వేడుకలు

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఇంటర్నేషనల్ మెన్స్‌డే వేడుకను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలలో పనిచేస్తున పురుష ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బి.యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె.మణి, ఉపాధ్యాయులు రషీద్, శ్రీనివాస్, సత్తయ్య, మల్లేష్, ఆలీం, ప్రవీణ్, పునందాస్, వినోద, లక్ష్మి దేవి, మహాలక్ష్మి , కరుణ, మమత, లావణ్య, ఫారియా, శ్రావణి, మాధవి, విజయలక్ష్మి , ఉమారాణి, చైతన్య, సంధ్య, మమత, శైలజ, అనూష, శ్వేత, లావణ్య, రేణుక, కల్యాణి, సరిత తదితరులు పాల్గొన్నారు. ఫోటోరైటప్



# ఉక్కు మహిళ ఇందిరాగాంధీ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** నిరుపేదల అభ్యున్నతికి పాటుపడిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ అని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని డిసిసి కార్యాలయం రెడ్ హౌస్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ అంజద్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీమ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడ:** భారతదేశ మాజీ ప్రదాన మంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ పరిధి ఖమ్మం క్రాస్‌రోడ్డులోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథయ చైర్మన్ వంగవీటి రామారావు, టీపీసీసీ డెలిగెట్ చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** పేదల పక్షపాతి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంక్షోభాలను సవాళ్లుగా స్వీకరించి గెలిచిన ఉక్కు మహిళ, దివంగత ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆమె విగ్రహానికి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మోత్కూరు మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వలిగొండ :** భారత దేశ మొదటి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా వలిగొండలోని ఇందిరా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మాజీ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో





బుధవారం ఘనంగా నిర్వహించారు.

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగతమాజీ ప్రధాన మంత్రి ఉక్కు మహిళ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో బుధవారం రోజున భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఇందిర చిత్రపటానికి నాయకులు పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా మున్సిపాలిటి మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, జిల్లా నాయకులు పోకల దేవదాస్‌లు పాల్గొని మాట్లాడుతూ భారత దేశ అభివృద్ధిలో ఇందిరా గాంధీ కృషితో పేద వర్గాలు ఎంతగానో అభివృద్ధి చెందాయన్నారు. నివాళులు అర్పించిన వారిలో పట్టణ శాఖ అధ్యక్షులు జడల చిన మల్లయ్య, రెమిడాల మధు, షేక్ ఇబ్రహీం, జంపాల వెంకన్న, కోనేటి కృష్ణ, పరమేశం, పోకల అశోక్, బెల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు



**ప్రజాపక్షం/చండూరు:** భారత దేశ తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతిని బుధవారం చండూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు. చండూరు పట్టణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అద్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆద్వర్యంలో పార్టీ నాయకులు స్వర్గీయ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ శ్రీమతి ఇందిరాగాందీ భారత ప్రధానిగా దేశానికి చేసిన సేవలను కొనాయాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేశ్ యాదవ్, మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** దేశ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టిన ఘనత భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీకే దక్కుతుందని నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్‌లు అన్నారు. బుధవారం భారత దేశ మొట్టమొదటి మహిళా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శ్రేణులతో కలిసి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి వంగూరి లక్ష్మయ్య,మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ నాయకులు కేసాని వేణుగోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కత్తుల కోటి పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/మర్రిగూడ:** భారతదేశ తొలి మహిళ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతిని బుధవారం మర్రిగూడ చౌరస్తాలోని ఆమె విగ్రహానికి నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు,మండల పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీను,మాజీ జెడ్పిటిసి,మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు,మండల పార్టీ నాయకుల తో కలిసి ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని కోండమడుగు గ్రామాల్లో దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అమే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ నిఖిల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కడెం లత రాజేష్ బాబు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరొద్దిన్, కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్, గోదాసు పృధ్వీరాజ్, బొడ్డు సాలయ్య, సురేందర్‌రావు, వనం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వేములపల్లి:** మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్టల పెద్ద వెంకన్న ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కురుపయ్య మాజీ సర్పంచ్ నాగవల్లి మధు మాజీ ఎంపీటీసీ గంజి శ్రీనివాస్ పాల్గొన్నారు.





## రైతుల మద్ధతు ధర పొందాలి

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్ధతు ధర పొందాలని రైతులను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కోరారు. పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే పెన్‌పహాడ్ మండలం అనంతారం, నారాయణగూడెం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించి తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యంలో గడ్డి, తాలు, దుమ్ము, మట్టి పెల్లలు లేకుండా శుభ్రపర్చి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని కోరారు. ధాన్యం మిల్లులకు తరలించిన వెంటనే కొనుగోలు వివరాలను ట్యాబ్‌లో నమోదు చేస్తే వేగవంతంగా రైతులకు డబ్బులు అకౌంట్‌లో జమ చేయవచ్చన్నారు.

**ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక...**

ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. అనంతారం గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులు నిమ్మల రేణుక, తాళ్లూరి రమాదేవిల ఇంటి నిర్మాణమును పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు సంబంధిత తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు ఇస్తే ఇసుక ఉచితంగా ఇస్తారని రవాణా ఖర్చులు లబ్ధిదారులు భరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లాల్ నాయక్, ఎంపిడిఓ జానయ్య, ఏఓ అనిల్, హౌజింగ్ ఏఈ నాగరాజు, ఏఈఓ శ్రావణి, పంచాయితీ కార్యదర్శి సోమయ్య, పిఏసిఎస్ కార్యదర్శి సైదులు పాల్గొన్నారు.

## నల్లబెల్లం, పటిక సరఫరా చేస్తున్న వ్యక్తి రిమాండ్



**ప్రజాపక్షం/దేవరకొండ;** నాటు సారా తయారీ కోసం అక్రమంగా పటిక, నల్లబెల్లం తరలిస్తున్న వ్యక్తిని బుధవారం రిమాండ్ చేసినట్లు దేవరకొండ ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం నల్లబెల్లం, పటిక సరఫరా కేసులో నిందితుడు నేరేడుగొమ్ము మండలం బోడుబాయి తండాకు చెందిన సభావర్ శంకర్‌ను గతంలో నల్లబెల్లం, పటిక తరలింపు కేసులో మండల రెవెన్యూ అధికారి ముందు బైండోవర్ చేయగా బైండోవర్ నోటీసులను దిక్కరించడంతో నిందితుడు శంకర్‌ను రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. బైండోవర్ నోటీసులు ఉల్లంఘిస్తే నిందితుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని సిఐ తెలిపారు.

## ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం వీరనారి ఝాన్సీలక్ష్మి బాయి జయంతి సందర్భంగా పాఠశాలలోని ఐదవ తరగతి విద్యార్థి బిందు ఝాన్సీ లక్ష్మి బాయి వేషాదారణలో అలరించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణు, సుధాకర్, లావణ్య, రేణుక, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలో బుధవారం ఎబివిపి ఆధ్వర్యంలో స్త్రీ శక్తి దివస్ కార్యక్రమం జరిగింది.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి ఏబివిపి నగర శాఖ ఆధ్వర్యంలో శ్రీ శక్తి దివాస్ సందర్భంగా ఝాన్సీ లక్ష్మి బాయి జయంతి ఉత్సవాలు సాయి సిద్దార్ధ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.

**ప్రజాపక్షం/దేవరకొండ;** ఝాన్సీ లక్ష్మి బాయి జయంతి సందర్భంగా బుధవారం ఏబివిపి ఆధ్వర్యంలో స్త్రీ శక్తి దివాస్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.







# పేదల పక్షాన సిపిఐ సమరశీల పోరాటాలు

(మొదటి పేజీ తరువాయి)
శ్రవణ్‌కుమార్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్దె శ్రీనివాస్, సహాయ కార్యదర్శి జగన్, గీత పనివారల సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి బొడిగె సైదులు, నాయకులు జిల్లా యాదయ్య, ఎండి అక్బర్, ఎం నాగయ్య, జిల్లా సత్యం, షేక్ షరీఫ్ పాల్గొన్నారు.



## ఒక్క సిపిఐ కార్యకర్త వెయ్యి మందితో సమానం

**ప్రజాపక్షం/మునుగోడు:** దేశంలో అనేక పోరాటాలతో త్యాగాలతో పెత్తందాని వ్యవస్థకు వ్యతిరేకంగా పేద ప్రజల పక్షాన నిలబడిన పార్టీ సిపిఐ అని నలగొండ జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం అన్నారు. ఈ సందర్భంగా మండల కమ్యూనిస్టు నాయకులు భారీ ఎత్తున బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ,ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు కె. శ్రీనివాస్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం,బొల్గూరి నరసింహ,తీర్పారి వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి,బి.లాలు,గోస్కొండ లింగయ్య,బండమీది యాదయ్య,మందులపాండు,వనం వెంకన్న, ఉప్పునూతల రమేష్,కాగితం వెంకన్న,మాధగోని సత్తమ్మ,దుబ్బ వెంకన్న,ఈదులకంటి కైలాస్,బండారు శంకర్,కట్కూరి లింగస్వామి,చాపల విప్లవ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.




## అనేక త్యాగాలతో నిలిచిన పార్టీ సిపిఐ

**ప్రజాపక్షం/ చండూరు/గట్టుప్పల:** దేశంలో అనేక పోరాటాలతో, త్యాగాలతో పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా పేద ప్రజల పక్షాన నిలబడిన పార్టీ భారత కమ్యినిస్టు పార్టీ అని నల్లగొండ జిల్లా సిపిఐ కార్యదర్శి ,ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం అన్నారు. సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మంలో డిసెంబర్ 26న నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ ఈనెల 15న గద్వాలలో బయలుదేరిన ప్రచార బస్సు జాత బుధవారం గట్టుప్పల మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా మండల కమ్యూనిస్టు నాయకులు భారీ ఎత్తున బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. గట్టుప్పల చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నర్సింహ్మా , ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్దె శ్రీనివాసులు , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గురిజ రామచంద్రం. తీర్పారి వెంకటేశ్వర్లు, మండలకార్యదర్శి రమేష్ , చాపల శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, జగన్ ,రాపోలు సత్తయ్య, యాదయ్య ,లక్ష్మయ్య, ముత్యం, శేఖర్ ,కారింగు శ్రీను ,గోస్కొండ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీలేని పోరాటాల సారథి సిపిఐ

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** భూమికోసం, భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పేద ప్రజల,కార్మిక, కర్షకులను దోపిడీ నుండి విముక్తి చేయడానికి దోపిడీ దారులకు,కార్పొరేట్ పెట్టుబడుదారులకు వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)వంద సంవత్సరాల నుండి రాజీలేని పోరాటాలను నిర్వహిస్తుందని ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం అన్నారు. 100 ఏళ్ల ముగింపు సభ విజయవంతానికి ఈనెల 15 న, గద్వాల్ లో ప్రారంబమైన బస్సు జాత బుధవారం పట్టణ కేంద్రంకు విచ్చేసిన ప్రచార జాతకు సిపిఐ పార్టీ మండల సమితి ఘన స్వాగతం పలికింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల నర్సింహా, ప్రజా నాట్య మండలి కె. శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్,మండల కార్యదర్శి పెండ్యాల శంకర్, చిట్యాల కార్యదర్శి అక్బర్, బోడిగె సైదులు గౌడ్, జిల్లా యాదయ్య, వ్యసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు వెంపటి శ్రీను,సీనియర్ నాయకులు వంగాల దశరథ,సిరపంగి స్వామి, నాగయ్య, మల్లేష్,నరసింహ,తీగల మల్లారెడ్డి,మహిళ సమాఖ్య సభ్యులు వస్కుల లక్ష్మీ, దుబ్బ పూలమ్మ ఉన్నారు.





# ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ విజయవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లాలో ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహచర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావులతో కలిసి ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా స్థిరపడేందుకు పెట్రోల్‌బంక్‌లు, సోలార్ పవర్ ప్లాంట్స్, ఆర్‌టిసిలో బస్సుల లీజ్, వడ్డీలేని రుణాలు, బ్యాంక్ లింకేజి ద్వారా రుణాలు, స్త్రీ నిధి ద్వారా రుణాలు, యూనిఫామ్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిలు ఇలా అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తుందన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఐక్యతతో ఉండి వాటిని సద్వినియోగం చేసుకొని ఆదాయం వచ్చేలా ఉపయోగించుకోవాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో కొత్తగా 7వేల మంది మహిళలు ఎస్‌హెచ్‌జిలో చేరారని ఇంకా ఎవరైనా ఉంటే ఎస్‌హెచ్‌జిలో చేరేలా కృషి చేయాలన్నారు. బ్యాంక్‌లో, ఏపిఎం, వివోఓలతో ఏమైనా సమస్య వస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిర మహిళ శక్తి చీరల పంపిణి కార్యక్రమాన్ని సమన్వయము చేసుకుంటూ ఎవరికి అసౌకర్యం కల్గకుండా విజయవంతం చేయాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ సీతారామారావు, ఇంచార్జి డిఆర్‌డిఓ శిరీష, డిపిఓ యాదగిరి, అదనపు డిఆర్‌డిఓ సురేష్, ఇతర జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, జిల్లా సమాఖ్య బాధ్యులు, పలువురు సహాయక మహిళా సంఘాల అధ్యక్షులు హాజరయ్యారు.

# సిఐటియు 4వ మహాసభలను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/మునగాల:** కార్మిక ఉద్యమాల సారథి సిఐటియు 4వ జిల్లా మహాసభలు ఈనెల 24, 25 తేదీలలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరుగు సభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కమిటి సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మహాసభల పోస్టర్‌ను వివిధ రంగాల కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు దేశంలో కార్మికవర్గ హక్కుల పరిరక్షణ కోసం పోరాటం చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా శ్రమదోపిడిని అంతం చేయడం కోసం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగార్జున, రేణుక, ఎం.రాజేష్, గురవయ్య, కోటేశ్వరరావు, రామారావు, నాగేశ్వరరావు, గోపయ్య, అంజయ్య, శ్రీను, రాంబాబు, స్వప్న, ధనమ్మ, మణి, సరోజన పాల్గొన్నారు.

# నా భూమిని నాకు ఇప్పించి న్యాయం చేయండి

### రైతు బోగారం కిష్టయ్య ఆవేదన



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం ఆరూరు గ్రామానికి చెందిన బోగారం కిష్టయ్య ఆరూరు గ్రామంలో తన భార్య బోగారం మంజుల కిష్టయ్య పేరు మీద 708 సర్వే నెంబర్‌లో ఉండబడిన ఒక ఎకరం 32 గుంటల భూమిని కబ్జా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే గ్రామానికి చెందిన సిఎన్ రెడ్డి కబ్జా చేసి తనకు భూమి ఇవ్వడం లేదని అధికారులకు మొర పెట్టుకోవడం జరిగిందని కిష్టయ్య ఆవేదన వ్యక్తం చేశారు. దళితుడైన తనకు భూమి వచ్చేలా న్యాయం చేయాలని కోరారు.